## ధరణి వల్ల అమ్మడం, కొనడం సులువు



ఏటూరునాగారం, నవంబర్ 21 : ధరణి వల్ల భూమి అమ్మడం, కొనడమనేది సులువుగా ఉంటుంది. తొందరగా పని అయిపోతుంది. లేకుంటే అధికారులు రైతులను పరేషాన్ చేస్తరు. కాంగ్రెస్ ధరణిని తీసేస్తామంటున్నరు. అంటే రైతులను ఇబ్బంది పెట్టాలనేది వారి ఉద్దేశం. ధరణి పోతే రికార్డుల కోసం అధికారులకు పైసలిస్తనే పనిచేస్తరు. కార్యాలయాల చుట్టూ తిరగాలే. రైతు బంధు పైసలు మంచిగనే పడుతున్నాయి. ధరణి పోర్టల్ ద్వారా రైతుల భూములకు భద్రత ఉంది. లేకుంటే ఎవరెవరి పేరునో ఎక్కిస్తరు. ఇదేమంటే నాకు తెలియదంటారు. వ్యవసాయం చేసేటోనికి ఇబ్బంది తెలుస్తది. కాంగ్రెస్‌కు ఏం పనిలేక రైతుల కంట కన్నీరు పెట్టే పనిచేస్తారు.

**- బాస పుల్లయ్య, ఏటూరునాగారం**

## కేసీఆర్ ప్రభుత్వమే సౌలత్ చేస్తాంది



ములుగు రూరల్, నవంబర్ 21 : కేసీఆర్ ప్రభుత్వమే సౌలత్‌గా ఉంది. నాకు ఎకరంన్నర పొలం ఉంటే ఇప్పుడు వరి పంట ఏసిన. పంటకు నీళ్లు కావాలంటే కరెంట్ కచ్చితంగా ఉండాలె. 24 గంటల కరెంట్ ఉంటనే రైతుల పంటలు పండుతయి. 3 గంటల కరెంట్‌తోని పంట చేతికి వస్తదా. 3 గంటల కరెంట్ ఇస్తామని అంటే ఏ లెక్కకు పంట పండుతుంది. రైతులు వ్యవసాయం బంద్ చేసుకోవాలె కావచ్చు. 9 గంటలు నీళ్లు పెడితే ఎకరం, రెండెకరాలు పారుతయి. 3గంటల కరెంట్ అంటే ఇయ్యాల కొన్ని, రేపు కొన్ని, ఎల్లుండి కొన్ని దొయ్యలు పారించుకుంటా ఉండాలా. ఇది మంచిగలేదు. 24గంటల కరెంట్‌తోనే రైతులకు మేలు జరుగుతుంది.

**- చొప్పదంట్ల పోశాలు, జాకారం, ములుగు మండలం.**





ములుగు రూరల్ : పార్టీలో చేరిన వారితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



ఏటూరునాగారం : బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో మెట్టు శ్రీనివాస్, కాకులమర్రి

# పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత

- **ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి**
- **బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు**

ములుగు రూరల్, నవంబర్ 21 : సీఎం కేసీఆర్ పాలనతో పాటు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల బీజేపీలో చేరిన జీవంతరావుపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కలాల అనిల్ మంగళవారం తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. ఆయనకు శ్రీనివాస్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండలంలోని కన్నాయిగూడెం గ్రామానికి చెందిన 30 బంజారా కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్సీ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమైందని పోచంపల్లి తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాకులమర్రి సమక్షంలో..**

ఏటూరునాగారం : మండలంలోని గోగుపల్లి, శివ్వాపూర్ గ్రామాల వారితో పాటు మండల కేంద్రంలోని 6,7 వార్డులకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సుమారు 200 మంది మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు, రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ అభ్యర్థి నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. వేర్వేరుగా జరిగిన చేరికల్లో కల్తీ ప్రేమ్‌సాగర్, ఈసం లక్ష్మి, కల్తీ చిన్నక్క, కర్నె ప్రసాద్, వెంకటవర్మ, ఉపేందర్, నాగమణి, నార పార్వతి, మాదిరి సురేశ్, బక్కయ్య, తిరుపతి, దాసరి వినోద్‌కుమార్, తిరుపతి తదితరుల్నురు. కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, తుమ్మ సంజీవరెడ్డి, కూనూరు అశోక్, తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, కాకులమర్రి ప్రదీప్‌రావు, కుమ్మరి చంద్రబాబు, తాడూరి రఘు, నార ప్రశాంత్, లక్ష్మి, బోడ సారయ్య, అబీద్, గండపెల్లి నర్సయ్య, ఇజాజ్, ముంజ రాజేందర్, చిక్కుళ్ల విజయ్, మహబూబియా, వావిలాల రాంబాబు, ఎలుకపల్లి శ్రీనివాస్, దన్నపునేని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



గోవిందరావుపేట : ఓటు అభ్యర్థిస్తున్న సమ్మారావు



ములుగు రూరల్ : ప్రచారం చేస్తున్న సుధీర్‌యాదవ్



కన్నాయిగూడెం : ప్రచారంలో బీఆర్‌ఎస్ శ్రేణులు

# నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- **మండల ఎన్నికల ఇన్‌చార్జి సమ్మారావు**
- **ఊరూరా బీఆర్‌ఎస్ విస్తృత ప్రచారం**
- **గడపగడపకూ వెళ్తున్న శ్రేణులు**

గోవిందరావుపేట, నవంబర్ 21 : బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు సాయికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ తుమ్మల హరిబా బు, నాయకులు దేవానాయక్, శ్రీనివాస్‌రావు, రామారా వు, వెంకటేశ్వర్‌రావు, సుమలత, శ్రీను, పూర్ణచందర్, లకావత్ వాగ, మోహన్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటా ప్రచారం**

ములుగురూరల్ : బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ నాయకులు మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోవిస్తృత ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ–1 పరిధిలో సీనియర్ నాయకుడు గండ్రకోట సుధీర్‌యాదవ్, ఎంపీటీసీ–2 గొర్రె సమ్మయ్య ఆధ్వర్యంలో వేర్వేరుగా దుకాణాలు, పలు కాలనీల్లో తిరుగుతూ మ్యానిఫెస్టోను వివరించారు.

**ఏటూరునాగారంలో..**

ఏటూరునాగారం : మండలంలోని దొడ్ల, కొత్తూరు, ఎక్కెల, ఏటూరునాగారంలోని పలు వీధుల్లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. దొడ్ల, కొత్తూరు గ్రామాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు పాల్గొని నాగజ్యోతికి ఓటేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో గడదాసు సునీల్ కుమార్, వలియాబీ, విజయ, కూనూరు అశోక్, తుమ్మ మల్లారెడ్డి, వెంకట్రాం నర్సయ్య, ఈసం స్వరూప, తూరం పద్మ, గండపెల్లి నర్సయ్య, తాడూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : మండలంలోని పాపయ్యపల్లిలో డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, పాలంపేటలో మల్క రమేశ్, సర్పంచ్ డోలి రజితాశ్రీనివాస్, ఆకిరెడ్డి రామ్మోహన్‌రావు, నర్సాపూర్‌లో జడ్పీటీసీ గై రుద్రమదేవీఅశోక్, లక్ష్మీదేవిపేటలో రాష్ట్ర నాయకుడు సూర్యనేని మురళీధర్‌రావు, సర్పంచ్ గట్టు కుమారస్వామి, నల్లగుంటలో సర్పంచ్ మందల సుచరితాశ్రీధర్‌రెడ్డి, గోపాల్‌రావు, సాదా యాదగిరి, వెంకటాపూర్‌లో సర్పంచ్ మెడబోయిన్ అశోక్, ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, ఎంపీటీసీ పోశాల అనితావీరమల్లు, కూరెళ్ల రామాచారి, రామంజాపూర్‌లో ఎంపీపీ బుర్ర రజితాసమ్మయ్య, వెల్తుర్లపల్లిలో సర్పంచ్ జగన్మోహనారావు, ఎల్లారెడ్డిపల్లిలో సర్పంచ్ శ్రీరంజినీప్రసాద్‌రెడ్డి ప్రచారం చేశారు. నాగజ్యోతిని గెలిపించాలని అభ్యర్థించారు.

**కన్నాయిగూడెంలో..**

కన్నాయిగూడెం : మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బుట్టాయిగూడెంలో సీనియర్ నాయకుడు చిన్నికృష్ణ, యూత్ అధ్యక్షుడు అశోక్, గ్రామ అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ములుగు అభ్యర్థి నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కావిరి పద్మ, వెంకటయ్య, రాజబాబు, రాజు, లక్ష్మీపతి, సూరయ్య, నాగార్జున్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

ములుగు టౌన్, నవంబర్ 21 : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర అధికారులతో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 20,573 ఓటరు గుర్తింపు కార్డులు జిల్లాకు చేరాయని, వాటిలో 62 మినహాయించి మిగతావి పంపిణీ చేశామన్నారు. మరో 2 రోజుల్లో 8,759 కార్డులు వస్తాయని, వీటిని పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్వో అంకిత్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఇలా త్రిపాఠి, ఆర్వో అంకిత్

## ఇంటి వద్దే ఓటు

ఏటూరునాగారం, నవంబర్ 21 : వికలాంగులు, 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు ఇంటి వద్దనే తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ తొలిసారి ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలో అధికారులు పలువురి ఇళ్లకు వెళ్లి ఓటు వేయించారు. గుట్టుగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నారు. ఓటు వేసే ప్రక్రియను వీడియో తీశారు. మండల కేంద్రంలో ఎన్నికల అధికారి అశ్విన్, మైక్రో అబ్జర్వర్ సంపత్ కుమార్, ఏఎస్సై సుబ్బారావు, రూట్ ఆఫీసర్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటు వేయించుకునేందుకు వచ్చిన ఎన్నికల అధికారులు

## ఇంటి వద్ద ఓటేసిన 52 మంది

ములుగు టౌన్, నవంబర్ 21 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఫారం 12డి కింద ములుగు నియోజకవర్గంలో 80 సంవత్సరాలు పైబడిన, 40 శాతం దివ్యాంగులైన ఓటర్లకు ఇంటి వద్దే ఓటేయడానికి ఎన్నికల కమిషన్ 153 మందికి ఆమోదం తెలుపగా, మంగళవారం వరకు 52 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. 80 ఏళ్ల పైబడిన వారు 29 , పీడబ్ల్యూడీ వారు 23 మంది ఇంటి వద్ద నుంచే ఓటు వేసినట్లు ఆమె వివరించారు.

## ఓటు సమాజాభివృద్ధికి తొలిమెట్టు

ఏటూరునాగారం, నవంబర్ 21 : ప్రతి పౌరుడూ తన వంతుగా బాధ్యతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి ప్రేమలత కోరారు. ఓటు సమాజాభివృద్ధికి తొలిమెట్టుగా పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం స్వీప్, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామంలో ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రేమలత మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జే చిన్న, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఘన్‌సింగ్, హరికృష్ణ, కర్నె ప్రణయ్, సుదర్శన్, చంటి తదితరులు పాల్గొన్నారు.